Eenadu గురువారం 24 డిసెంబరు 2015

# క్రికెట్ కప్ విజేత విజ్ఞాన్ కళాశాల జట్టు



గెలిచిన ఆనందంలో విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల జట్టు

**మేడికొండూరు, న్యూస్‌టుడే:** గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల విశ్వభారతీ ఫార్మసీ కళాశాలలో వారం రోజుల నుంచి జరుగుతున్న ఓపీ నారాయణ మెమోరియల్ క్రికెట్ కప్ జిల్లాస్థాయి మ్యాచ్‌లు ముగిశాయి. బుధవారం ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల వడ్లమూడి జట్టు, పేరేచర్ల విశ్వభారతి ఫార్మసీ కళాశాల జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచి విశ్వభారతి జట్టు ఫీల్డింగు ఎంచుకుంది. బ్యాటింగుకు దిగిన విజ్ఞాన్ కళాశాల జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. అనంతరం 105 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విశ్వభారతి కళాశాల జట్టు విజ్ఞాన్ బౌలర్ల ధాటికి నిలువలేక కేవలం 7.3 ఓవర్లలో 31 పరుగులకు కుప్పకూలింది. 74 పరుగుల తేడాతో విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. విజ్ఞాన్ జట్టులో చక్రి 41 పరుగులు చేసి జట్టు విజయానికి తోడ్పడగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను సిద్దార్థ కైవసం చేసుకొన్నాడు. గెలిచిన జట్టుతో పాటు, వివిధ విభాగాల్లో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లకు సోమవారం బహుమతులు అందజేస్తున్నట్లు విశ్వభారతి కళాశాల కరస్పాండెంట్ శకుంతల తెలియజేశారు.